తెలంగాణ

Apr 12 2020 @ 11:35AM



# శభాష్ పిల్లలూ.. లాక్‌డౌన్ వేళ గొప్ప సందేశమిచ్చారు!




**హైదరాబాద్:** కోవిడ్-19(కరోనా వైరస్) వ్యాప్తిని అడ్డుకునేందుకు అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరం. అంతేకాదు జనాల్లో ఉండే భయాందోళనలు తొలగించడం కూడా అంతేముఖ్యం. భయాన్ని వీడి.. కరోనాపై విజయం సాధించాలన్న చైతన్యాన్ని అందరిలో తీసుకురావాలి. ఓ స్ఫూర్తి నింపాలి. ఇదే ఆలోచనతో నగరానికి చెందిన మాతృశ్రీ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు ఓ ప్రచార కార్యక్రమాన్ని రూపొందించారు. 'ఇండియా విల్ ఫైట్.. ఇండియా విల్ విన్' అనే నినాదంతో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. India Will Fight India Will Winలోని ఇంగ్లీష్ అక్షరాలను ఒక్కొక్కరూ పట్టుకుని మొత్తం 26 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీన్ని ఎవరికి వారు వారి ఇంటి దగ్గర నుంచే నిర్వహించడం విశేషం. ఒకరినొకరు కలవకుండా... ఇంట్లోనే ఉండాలన్న నిబంధనను ఉల్లంఘించకుండా ఈ సందేశాన్ని అందరిలోకి తీసుకు వెళ్లే ప్రయత్నం చేశారు.

లాక్‌డౌన్ నిబంధనలు ఆచరణలో పెడుతూ, ఇంట్లోనే ఉండటం, భౌతిక దూరాన్ని పాటించడం వల్ల ఒనగూరే ప్రయోజనాలను చిన్న వీడియో రూపంలో రూపొందించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. #stayhome, #besafe అంటూ కరోనా భూతంపై విజయం సాధించాలని పిలుపునిచ్చారు. మాతృశ్రీ సంస్థల అధ్యాపకుడు టి. రాజారామన్న నేతృత్వంలో ఈ కార్యక్రమం రూపొందింది.

Advertisement
Advertisement

తెలంగాణ మరిన్ని...

తెలంగాణలో 14కు చేరిన మృతుల సంఖ్య




నల్గొండ జిల్లాలో దారుణం.. భార్యను చంపి..